

# కాకినాడ టు వైజాగ్

నాచర్ల సూర్యనారాయణ

బస్ కాంప్లెక్సులో రిక్షా దిగేసరికి రెండున్న రయింది.

విశాఖపట్నం వెళ్లే బస్సులు ఆగే బెర్తు వైపుగా వెళ్లి బ్రీఫ్ కేస్ క్రిందపెట్టి, పేంటు జేబులో నుంచి సిగరెట్ పాకెట్ తీస్తూ యథాలావంగా ఓ మారు చుట్టూ చూశాను.

పది మంది లోపే ఉన్నా రక్కడ. అంటే - కొద్ది సేపటి క్రితమే ఒకటి రెండు బస్సులు వెళ్లిపోయి ఉండొచ్చు!

ఎడమ పక్కగా - కా స్తంత దూరంలో స్తంభం చాటుగా నిలబడి ఇంకొకామెతో మాట్లాడుతున్న వ్యక్తి నా దృష్టి నా కర్షించింది.

సందేహం లేదు - తను సుకుమారే!

నాలుగు సంవత్సరాలు పై నైంది ఆమెని చూసి. 'వెళ్లి పలకరిద్దామా?' అన్న ఆలోచ నొచ్చింది కానీ - మనసు వెనక్కు లాగింది.

సిగరెట్ కాలుస్తూ నిలబడ్డంలో ఎదురుగా పుస్తకాల దుకాణం కనిపించింది. కాలక్షేపాని కో సినిమా పత్రిక తీసుకుందా మనిపించింది.

అటు వెళ్లడమే నా పొరపాటు. సుకుమారి నన్ను చూసి, గుర్తు పట్టి అక్కడి నుంచే పేరు పెట్టి పిలిచింది.. మ రింక తప్పలేదు.

"బా వున్నావా?" అభిమానంగా పలకరించింది.

త లూపేను. తననీ అదే మాట అడిగాను - ఫార్మల్‌గా.

"వైజాగు - అన్నయ్య గా రింటికి వెడదామని బయలుదేరాను. రిక్షా ఇలా లోపలికి వస్తుండగానే ఓ బస్ వెళ్లిపోయింది. నువ్వు వైజాగ్‌లో స్వంతంగా గారేజి పెట్టావట. బాగా సాగుతోందా?" ఆసక్తిగా అడిగింది.

మళ్లీ త లూపుతూ ఆ ప.క్కనే నిల బడున్న యువతి వంక చూశాను.

తెల్లగా, పొడవుగా ఉంది. లే తాకు పచ్చ రంగు చీరె ఆ ఒంటికి చాలా బాగా అమరింది. ఇరవై రెండేళ్లుంటాయ్. అందమైన గుండ్రని ముఖం. సుందరమైన వంపులున్న విగ్రహం. కాగా - అవివాహిత.

"నాకు తెలిన వా ళ్లెవరూ కాదులే! ఇప్పుడు ఇక్కడే పరిచయమైంది. పేరు పవిత్రట. బీ యస్సీ పా సయిందట. రేపు వైజాగ్‌లో ఏదో ఉద్యోగానికి ఇంటర్వ్యూ కని వెడుతోందట..." నవ్వుతూ చెప్పింది సుకుమారి.

ఆమె ఎవరో తెలియ దంటోంది గనుక, మ రింక నే నా పరిచయానికి ప్రాముఖ్యం ఇవ్వలేదు. సుకుమారి కూడా న న్నామెకి పరిచయం చెయ్యలేదు.

మేం - మా మాటల్లో పడ్డాం.

పవిత్ర నా వంక అ దో పరిశీలనగా చూస్తున్నట్టనిపించింది నాకు. సుకుమారితో మాట్లాడుతూ ఓ సా రామె వంక చూశాను.

## మానసిక ఆందోళనకు మూత్రచికిత్స

ప్రముఖ గాంధేయుడు, మాజీ ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ స్వమూత్ర పానం గురించి చర్చించినప్పుడు ఎంతో మంది విమర్శించారు కాని, మూత్ర చికిత్సలోని గొప్పతనాన్ని మాత్రం గ్రహించలేకపోయారు.

ప్రస్తుతం న్యూ సౌత్ వేల్స్ యూనివర్సిటీకి చెందిన ఎం. మిల్స్, టి. ఫ్రాన్స్ అనే శాస్త్రజ్ఞులు మూత్రపానం వల్ల మానసికాందోళన, ఉద్వేగం గణనీయంగా తగ్గుతాయని పరిశోధనల ద్వారా రుజువు చేసి మరీ చెబుతున్నారు. ఆస్ట్రేలియాకు చెందిన పరిశోధనా పత్రికలు ఈ అంశానికి ఎంతో ప్రాముఖ్యాన్ని ఇచ్చాయి.

ప్రతి తెల్లవారుజామునా మూత్ర పానం చేయడం మంచిదని ఈ శాస్త్రజ్ఞులు కూడా అభిప్రాయపడుతున్నారు. ఈ మూత్రంలో ఉండే మెలటోనిన్ అనే హార్మోన్ ఒంటి నొప్పులను తగ్గించి సుఖంగా నిద్ర వచ్చేలా చూస్తుంది.

ఎంతో ఉపశాంతిని కలిగిస్తుంది. ఫలితంగా మానసికోద్వేగం నమసిపోతుంది. ఆందోళన తగ్గడం మూలాన రక్తపోటు కూడా నిలకడగా ఉంటుంది.

స్వమూత్ర పానం కనీసం నెల రోజులపాటైనా చేయాలి. మెదడు మీద ఉన్న ఒత్తిడిని తగ్గించడంలో ఈ



మూత్రపానం ఎంతగానో దోహదపడుతుంది. ధ్యాన చింతనకు కావలసిన ఏకాగ్రత ఇందుమూలంగా సిద్ధిస్తుంది.

స్వమూత్రం కన్నా చిన్న పిల్లల మూత్రంలో మెలటోనిన్ అధికంగా ఉండి మానసిక ఒత్తిడిని తగ్గించడంలో బాగా ఉపయోగపడుతుందని పరిశీలనలు వెల్లడి చేస్తున్నాయి. ఈ మూత్ర చికిత్స గురించి లోతుగా పరిశోధనలు జరుగుతున్నాయి.

డాక్టర్ గుమ్మనూరు రమేష్‌బాబు
[మద్రాసు]

"మిమ్మ ల్నెక్కడో చూశానండీ?!" దీర్ఘం తీసిం దామె.

ఏమో! నేను మాత్రం ఆమె నెప్పుడూ చూళ్ళేదు. నవ్వి ఊరుకున్నాను. సుకుమారి కలగ జేసుకుంది - "ఇత నుండేది వైజాగులోనే. మీ కక్కడ చాలా మంది బంధువు లున్నారన్నారుగా! తరచూ అక్కడికి వెళ్లడంలో ఎక్కడైనా తారసపడ్డాడేమో?" అంది.

దాని కామె సంతృప్తి చెంధినట్టు కన్పించలేదు. సాలోచనగా తల అడ్డంగా ఆడించింది. అదే సమయానికి అమలాపురం నుంచి వచ్చిన బస్సు బెర్తు దగ్గర ఆగింది. ఎవరి బాగేజి వాళ్లు పట్టుకుని ముగ్గురం కదిలాం.

"లాభంలేదు - ఒక్క సీటూ ఖాళీ లేదు. పైగా, అన్నీ వైజాగు టిక్కట్లేనట!"

అప్పటికే - బుల్లెట్‌లా లోపలికి దూసుకుపోయి బస్సంతా కలయదిరిగేసి నిరుత్సాహంగా దిగిపోతున్న ఓ నడివయస్కుడు ఎవరితోనో చెబుతున్నాడు.

ఆ మాట వింటూనే ఆగిపొయాం. అయినా, తొందర మీద ఉన్న వాళ్లు స్టాండింగుకి సిద్ధపడి బస్సులోకి చొరబడుతున్నారు.

కండక్టర్ ఆ తలుపు మూసిన ఉత్తర క్షణంలో - కాకినాడ డిపో నుంచి శ్రీకాకుళం వెళ్లే బస్ వచ్చి ఆగింది. అన్ని సీట్లూ ఖాళీయే గనుక తాపీగా ఎక్కాం. లోపలకి వెళ్లడంతోనే ఎదురుగా కనిపించిన సీట్లో పవిత్ర సర్దుకుంటే - ఆ వెనక సీట్లోకి సుకుమారి వెళ్లింది. నే నింకా ముందుకు వెళ్లబోతుంటే - "ఖాళీయే కదా, ఇలా కూర్చో..." అని పిలిచింది సుకుమారి.

ఓ నిముషం తటపటాయించి మరీ కూర్చున్నాను తన పక్కన.

ఎందుకంటే - ఒకనాడు - పెళ్లి పీటల మీద నా పక్కన కూర్చోవడానికి తిరస్కరించిన వ్యక్తి తను!

తను చేస్తున్నది చిన్న ఉద్యోగమే అయినా, నన్ను అందలం ఎక్కించేయాలని ఆశపడిన మా నాన్న - నా టెన్త్ క్లాస్ పరీక్ష పోయిందని తెలిసిన, రోజున కోపం అపుకోలేక నన్ను చావ చితగ్గొట్టి, ఆ మరునాడు ఉదయాన్నే ఓ మోటారు షెడ్డుకి నన్ను రెక్క పట్టుకు లాక్కెళ్లి "ఈ ప నైనా బుద్ధిగా నేర్చుకుని బాగుపడు" అని వదిలేశాడు.

ఆ మా టయినా దక్కించుకోవాలని ప్రయత్నిస్తూనే, కాస్తంత పౌరుషంతో పాటు పడి మూడు దఫాలుగా టెన్త్ క్లాస్ పరీక్షల్ని గట్టెక్కించాను. కాని కాలేజీకి వెళ్లాలన్న ఆలోచనమాత్రం పెట్టుకోలేదు. ఎందుకంటే - అప్పటికే నేను చేస్తున్న పనిలో ఓ గుర్తిం పొచ్చింది. మంచి జీతం కూడా పడింది.

అప్పట్లో - ఒకే ఇంట్లోని రెండు వాటాల్లో పక్కపక్కగా ఉండే వాళ్లం మేమూ, సుకుమారీ వాళ్లూ. మా రెండు కుటుంబాల మధ్య చాలా మంచి అనుబంధ ముండేది. నాకు సుకుమా రంటే మరీ అభిమాన ముండేది! తనూ నాతో చాలా స్నేహంగా ఉండేది.

వచ్చేవారం :
'కథా ప్రభ'లో
జి.ఆర్. మహర్షి
రచన
**'విధ్వంస దృశ్యం'**

●

ఆ దరిమిలా, స్వంతంగా ఇల్లు కట్టుకుని వెళ్లిపోయారు వాళ్లు.

రెం డేళ్లకి - మా నాన్న కూడా స్వంతా ని కో ఇల్లు కొనగలిగాడు. దాంతో ఆయన గారికి ఆ గృహ ప్రవేశం జరిగిన నాడే మొదలైంది - నాకు పెళ్లి చేయాలన్న ఆలోచన. ఆయనతో చెప్పలేక అమ్మ దగ్గర గారాలు పోయాను - చేసుకుంటే నేను సుకుమారినే చేసుకుంటానని!

అమ్మ నవ్వింది. విషయం తెలిశాక నాన్న నవ్వేడు. ఇద్దరూ కలిసి వెళ్లి చెప్పేక సుకుమారి తల్లి దండ్రులూ సంతోషించారు. కాని ఏ టొచ్చీ - నేను కోరుకున్న మనిషి మాత్రం నొసటితో వెక్కిరించింది!

నేనంటే ఇష్టమేనట! కాని - నన్ను పెళ్లి చేసుకోవడం కుదరదట! మంచి మంచి చీరలు కడుతోంది. చక్కటి మేచింగ్ జాకెట్లు వేసుకుని కొత్త కొత్త ఫాషన్లకు అలవాటు పడింది.

మరి, నేను? చేస్తున్నది మోటారు షెడ్లో ఉద్యోగం. 'వర్క్ ఈజ్ వర్‌షిప్' అని అనుకున్నా అనుకోకపోయినా ఆయిలు బట్టలు వేసుకోకతప్పదు. ఇస్త్రీ బట్టలు వేసుకెళ్లి అక్కడ మరకలు అంటించుకురావడ మెందుకని, కాకీ యూనిఫాంతోనే వెళ్లడం, రావడం మొదట్నుంచీ అలవాటు చే సేసుకున్నాను.

అందుకే నే నామెకి పనికిరాలేదు!

బట్టలు నలగకుండా, ఫేను క్రింద దర్జాగా కాలు మీద కాలు వేసుకు కూర్చునే ఉద్యోగం చేసే వాడు తన భర్త కావాలని ఆమె కాంక్షట!

ఆ మాట - నేను వెళ్లి అడిగినప్పుడు నా ముఖం మీదే చెప్పింది.

ఆ మరునటి సంవత్సరం ఆమె అభీష్టం నెరవేరింది. బాంకులో పనిచేస్తున్న వాడి చేత మూడు ముళ్లూ వేయించుకుంది. మూడవ నెలలోనే కాపురానికి కూడా వెళ్లిపోయింది. అదీ - హైదరాబాద్..!

కండక్టర్ సీటు దగ్గరకి రావడంతో - నేను గతంలో నుంచి వర్తమానంలో కొచ్చి జేబులో నుంచి వంద నోటు తీసి ఇస్తూ "రెండు వైజాగ్" అన్నాను.

టిక్కట్లూ, చిల్లరా ఇచ్చి వెళ్లి పోయా డతను. జాకెట్లో నుంచి పర్సు తీసి - నోట్లు లెఖ్ఖబెట్టి మడత పెట్టి "నా టికెట్ ఛార్జి" అని నా చొక్కా జేబులో కుక్కింది సుకుమారి.

మాట్లాడ లేదు నేను.

కాని - తను వదిలి పెట్టలేదు. ఏ ప్రశ్నను

# మొదటి టెస్ట్‌ట్యూబ్ పులి



**అమెరికాలోని** ఒక మహలునందు గల హెన్రీ డూర్లీ జంతు ప్రదర్శనశాలలో ప్రపంచంలో మొట్ట మొదటి టెస్ట్ ట్యూబ్ పులి జన్మించింది. సైబీరియాకు చెందిన ఏడున్నర ఏళ్ల వయసు గల పులి ఈ టెస్ట్ ట్యూబ్ పిల్లకి జన్మనిచ్చింది. ఈ టెస్ట్ ట్యూబ్ పులిని సృష్టించడం కోసం శాస్త్రవేత్తలు 14 ఏళ్లు కృషి చేశారు. వాషింగ్టన్ జూలో ఉన్న మగ పులి వీర్యకణాల్ని కృత్రిమ పద్ధతుల ద్వారా ఈ సైబీరియన్ పులి గర్భంలో ప్రవేశపెట్టి ఫలదీకరణం చెందించారు.

సేకరణ : వేంపల్లి గంగాధర్ [రైల్వే కొండాపూర్]

తప్పించుకోవాలని - నేను ముందుగా తనని చూసి కూడా పలకరించడానికి వెళ్లలేదో - అదే ప్రశ్న అతి కుతూహలంగా అడిగింది.

సమాధానం చెప్పకుండా నవ్వేసి, సినిమా పత్రిక మడత విప్పేను.

బస్ పిఠాపురం దాటింది.

"నా సంగతి సరే - వదిలెయ్.. నిన్ను కాదని నే నిప్పుడేం సుఖపడి పోవడంలేదు. నా సంగతులన్నీ చూచాయగా నీకు తెలిసే ఉంటాయ్. నా గ్రహచారమో, స్వయం కృతాపరాధమో ఏదో అయిపోయింది. కాని - నువ్విలా ఉండిపోవడం మాత్రం . నాకేం నచ్చలేదు.. " చిన్నగా గొణిగింది.

ఇంతకు ముం దడిగిన ప్రశ్ననే ఇప్పుడు సానుభూతి రూపంలో అడిగింది.

వినిపించుకో దల్చుకోలేదు నేను.

ఉడికి పోయింది. పత్రిక లా గేసుకుని తన ఒళ్లో పడేసుకుంది. గుర్రుగా చూసింది. అదీ పట్టించుకోలేదు నేను. నిర్లిప్తంగా సిగరెట్ ముట్టించాను. బస్‌లో కాల్చడం తప్పే. కాని ఉదూర ప్రయాణంలో ఆ బలహీనతను అధిగమించడం కష్టం. అందునా, అటువంటి సమయంలో!

"నేను కాదన్నానని నువ్వేం విరక్తి చెందిపోలేదు. ఆ కూరాడ సంబంధం అలా అయినందు కెందుకని బాధపడాలి? పెళ్లి చూపులకి వెళ్లావ్.. పిల్ల , నచ్చిం దనుకున్నావ్.. అదే నిశ్చయమౌతుం దనుకున్నావ్.. అంతే కదా! ఆ పిల్ల అంతకుముందే ఒకడిని ప్రేమించిందనీ, పెద్దల బలవంతం మీద పెళ్లి చూపులకి కూర్చుం దనీ మీ వాళ్లకి మాత్రం తెలుసునా? ఇంకా నయం - ముహూర్తం పెట్టుకునే ముందే అది తను ప్రేమించిన వాడితో లేచిపోయింది గనుక సరిపోయింది! ఆ మాట కొస్తే - అది చేసింది మంచి పనే! తనకి నచ్చిన వాడితో ముందే వెళ్లిపోయింది. దానికి నువ్వు సంతోషించాలి కాని - అన లింక పెళ్లే చేసుకోనని సన్యాసం పుచ్చుకోవడంలో అర్థ మేమైనా ఉందా?" ఆవేశంగా చదివేసింది సుకుమారి.

ఆ ఆవేశం నన్ను కాస్త కదిలించింది. ఆ రోజున తను నన్ను భర్తగా ఆమోదించకపోయినా, నా పట్ల తనకి అంతో ఇంతో అభిమాన మున్నదన్న సంగతి నాకు తెలును.

గత రెండేళ్లుగా ఆమె కాకినాడలో వాళ్ల పుట్టింట్లోనే ఉంటోంది. రెండు మూడు నెలల కొకసారైనా తను మా ఇంటి కొస్తుం టుందట! మా అమ్మా నేను ఇంటి కెళ్లినప్పుడల్లా తన మాట చెబుతుంటుంది. మా పెళ్లి కా నందువల్ల మా రెండు కుటుంబాల మధ్య విభేదా లేం రాలేదు. మా అమ్మ కూడా వా ళ్లింటికి వెడుతుంటుంది.

"ఏమిటో? నేను బాగా ఇష్టపడిన రెండు సంబంధాలూ వెంట వెంటనే చెరొక లాగా బెడిసికొట్టే సరికి నాకు మనసు విరిగిపోయింది. నా కసలు కళ్యాణ రేఖ లేదేమో అనిపించింది. అందుకే - మ రింకే సంబంధం చూ డొద్దని వైజాగుకి మకాం మార్చేశాను. అక్కడికి వెళ్లిన వేళా విశేషం బా వుంది. స్వంతంగా గారేజి పెట్టుకున్నాను. రాబడీ బా వుంది.. జీవితం హాయిగా వెళ్లిపోతోంది.. " అని నవ్వేను.

"అంటే - ఇం కెప్పటికీ పెళ్లి చేసుకోవా?!"

"మళ్లీ అదే ప్రశ్నా? వద్దు - ఆ మాట వదిలెయ్.."

రెండు మూడు క్షణాలు నా ముఖంలోకి మౌనంగా చూసి, విండో వైపుగా తిరిగి పోయింది. ఆ తిరగడంలో - సుళ్లు తిరుగుతున్న నీళ్లు స్పష్టంగా కన్పించా యా కళ్లల్లో.

సీటుకి జారబడి కళ్లు మూసుకున్నాను.

నన్ను చేసుకో నన్నందుకు ఇప్పుడు బాధపడుతోందా?

మొగుడితో మూడేళ్లు కాపురం చేసి వచ్చేసింది తను. అది కాపురం కా దనీ, నరకం అనుభవించి వచ్చిం దనీ - ఓ సా రెప్పుడో అమ్మ బాధపడుతూ చెప్పింది. తనకి అన్ని విషయాలూ తెలిసినా నాకు అన్నీ చెప్పదు.

సుకుమారి మొగుడికి తాగుడు అలవాటుంది. చిల్లర తిరుగుళ్ల వ్యసనమూ ఉంది. ఆఫీసుకి ఎంత ఫ్రెష్‌గా వెళ్తాడో, సాయంత్రం ఆఫీసు నుంచి కూడా అంత ఫ్రెష్‌గానూ మొగుడు తిరిగి రావా లనుకుని ఆశపడిన మనిషామె.

కాని - ఏ అర్ధరాత్రప్పుడో - ఓ ఆటోవాడో, ఓ రిక్షావాడో అతన్ని ఈడ్చుకొచ్చి ఇంట్లో మంచం మీద పడేసి పోవడం జరుగుతుండేది.

అదీ ఎలాగో సహించింది.

ఎవ రెవరో ఆ డాళ్లని వెం టేసుకొచ్చి పడక గది తలుపు బిగించడం మొదలు పెట్టేసరికి తట్టుకోలేక పోయింది. అతనిని వారించబోయింది. అత నా వ్యసనాన్ని నివారించుకోలేకపోయాడు. అడ్డు పడుతోందని



### ఫ్లాటు పాట్లు


వెంకట్రావు తన స్నేహితుడు రామారావుతో -

"ఒరేయ్! నీవు సలహా ఇచ్చినట్లు నేను చవగ్గా విజయవాడ రోడ్డులో మారుతీనగర్‌లో ఒక ఫ్లాటు కొన్నా రా!"

రామారావు : 'నీ పోరు పడలేక అదే రోడ్డులో నేనూ శ్రీనగర్‌లో ఒక ఫ్లాటు అతి చవగ్గా కొన్నానురా!

ఇద్దరూ స్కూటరు మీద ఒకరి ఫ్లాటు మరొకరు చూపటానికి వెళ్లారు. ఇద్దరూ ఒకే ఫ్లాటు దగ్గరికి వచ్చి "ఇదేరా!" అని ఒకరికొకరితో అన్నారు. ఆ ఫ్లాటులో అప్పుడే ఒక గది వేసుకుని ఉంటున్న మూడవ వ్యక్తి వీళ్లతో - "నా ఫ్లాటులోకి వచ్చి ఏమి టీ గొడవ?" అన్నాడు.

కె.ఆర్కే. [హైదరాబాదు]



## చర్చిల్ చమత్కారం



బ్రిటిష్ ప్రధాని చర్చిల్‌ను ఓ సందర్భంలో ఓ పత్రికా విలేఖరి "మీ ఉద్దేశ్యంలో రాజకీయ నాయకునికి ఉండవలసిన లక్షణాలు ఏమిటి?" అని ప్రశ్నించాడట.

ఏ ప్రశ్నకు వెంటనే స్పందించిన చర్చిల్ తడుముకోకుండా తన సహజ సిద్ధమైన చతురతతో -

"ఏ ముందీ, వ్యక్తిలో సామర్థ్యం ఉండాలి" అన్నాడట.

ఆ వెంటనే "రేపు ఏమవుతుందో, మరో వారంలో ఏం జరుగుతుందో - మరో నెలలో ఏమి జరుగబోతున్నవో, మరో సంవత్సరంలో ఏం చేయబోతున్నామో, ఏ మార్పులు రానున్నాయో రాజకీయ నాయకుడు జోస్యం చెప్పగలగాలి అన్నాడట. ఆ తర్వాత సామర్థ్యం కావాలి. దేనికో తెలుసా ? అని ఆగి, "తాను చెప్పిన వన్నీ ఎందుకు జరగలేదో ప్రజలకు వివరించి చెప్పి ఒప్పించడానికి" అనగానే అంతా సవ్వేశారట.

సేకరణ : కొల్లేపల్లి రత్నావతి [రాజమండ్రి]

తన్నడం మొద లెట్టాడు. పౌరుషం కొద్దీ ఇంకా పేట్రేగి పోయాడు.

ఆ పరిస్థితిలో మరింక అక్కడ ఉండలేక కాకినాడ వ చ్చేసింది. ఇంత వరకూ, అత నిలా తొంగి చూడలే దుట. "కాపురం కావా లనుకుంటే అన్నింటికీ ఒడబడి తను తను వెళ్ళాలి తప్ప, వాడు తీసుకెళ్ళడు" అని ఓ సా రెప్పుడో అమ్మ ఎవరితోనో అంటుంటే విన్నాను.

బస్ తునిలో ఆగింది.

"పది నిముషా లాగుతుంది. టీలు తాగే వాళ్లు వెళ్లండి. సామాను భద్రం" అని చెప్పి దిగిపోయాడు కండక్టరు.

"మనం లిమ్కా తాగుదామా?" అ నడిగాను సుకుమారిని.

త లూపి లేచింది. తనని డోర్ దగ్గరే నిలబడమని చెప్పి వెళ్లి రెండు లిమ్కా బాటిల్స్ తీసుకొచ్చాను. నా వెనకనే వచ్చి నట్టుంది - మా ముందు సీట్లో కూర్చున్న పవిత్ర గోల్డ్ స్పాట్ సీసా తీసుకుని మా పక్కనే వచ్చి నిలబడింది.

సీసా పట్టుకుంది కాని ఇంకా స్ట్రా నోట్లో పెట్టలేదు. మా సీసాల్లో ద్రావం సగం తరిగిపోయింది.

"ఏమి టాలోచిస్తున్నారు ?" సుకుమారి అడిగిం దామెని.

"ఈయనని గురించే!" పరధ్యానంగా అనేసి, అంతలోనే నాలుక కరచుకుని, చటుక్కున స్ట్రా నోట్లో పెట్టుకుంది.

సుకుమారీ, నేనూ ముఖ ముఖాలు చూసుకున్నాం. చిన్నగా నవ్వుకున్నాం.

"అయితే - ఇతనిని ఎక్కడ చూశారో ఇంకా గుర్తు రా లేదన్నమాట ? కొంచెం వెటకారంగా అడిగింది సుకుమారు.

"వచ్చింది. అందుకే బాధ పడుతున్నాను."

ఈ సారి నవ్వు కోకుండా చూసుకున్నాం ఒకరివంక ఒకరం.

ఆమె స్ట్రా వదిలేసింది. ఓ సిప్ చేసిం దేమో! ఆ సీసాని అలాగే ఆ పక్క నున్న స్తంభం పక్కగా పెట్టేసింది. పైట చెంగుతో కళ్ళు పత్తుకుంది. చూపుడు వేలును ముక్కు క్రింద రానుకుంటూ వెక్కును నియంత్రించుకుంది.

"ఏమిటీ ? ఇతనిని ఎక్కడ చూశారు ?" ఆమె భుజం మీద చెయ్యి వేసి ఆత్రంగా అడిగింది సుకుమారి.

అలాంటి ఆరాటం నా లోనూ కలిగింది.

"చెప్పటానికి నాకే సిగ్గుగా ఉంది. కాని - మీ మాట లన్నీ విన్నాక, మీ విషయం తెలిశాకా చెప్పాలనే అనిపిస్తోంది..." అని ఆగి గొంతు సవరించుకుంది. గొంతు గద్గదికంగా ధ్వనించింది.

సుకుమారి తన చేతిలోని ఖాళీ సీసా నా కందించి "నడవండి - ఆ వైపు వెళ్లి మాట్లాడుకుందాం.." అంటూ ఆమె నలా పొదివి పట్టుకుని, మా బస్ ఆగిన ప్రదేశానికి కుడి వైపుగా ఉన్న గేంగ్‌వేలోకి తీసుకెళ్లింది.

అది వాడకంలో లేదు గనుక జనం లే రక్కడ. రెండు సీసాలూ అక్కడి స్తంభం పక్కగా పెట్టేసి నేను కూడా గబగబా వెళ్లాను వాళ్ల వెనక.

"మిమ్మల్ని కించపరచాలని గానీ, మీరు తనకి నచ్చలేదని గానీ ఆ పని చెయ్యలేదు మా అక్క. పెళ్లి చూపులకి కూర్చోనని మొరాయిస్తే - ఆ ఊరు కాని ఊళ్లో మీరు అనవసరంగా అవమానం పాలవుతా రని ఒప్పుకుంది.- అంతే!" నా ముఖంలోకి చూస్తూ నెమ్మదిగా చెప్పింది పవిత్ర.

ఆమె ఎవరో - మా ఇద్దరికీ అర్థమైపోయింది.

"నేను మీ మాటలన్నీ విన్నాను. సుకుమారి గారు చాలా కరక్టుగా చెప్పారు. మా అక్క తనకి నచ్చిన వాడితో ముందే వెళ్లిపోయి మీకు మేలే చేసింది. పెళ్లి చూపుల విషయం ఆ క్షణం వరకూ తనకి తెలీదు. లేకపోతే - ఇంకొంచెం ముందే ఆ పని చేసుండేదేమో! అస లా రోజు ఇచ్చిపుచ్చుకునే విషయాల దగ్గర మీకూ, మాకూ తేడా లొస్తే ఏ మయ్యేదీ ? మీ రప్పుడు మా అక్క లేచిపోయిన విషయం గురించి పట్టించుకునే వారా ?"

చూపులో చూపు నిలబెట్టి ఆమె అడిగిన సూటి ప్రశ్న నన్ను తికమక పెట్టింది.

సుకుమారి, నా ముఖ కవళికల్ని చదివే ప్రయత్నం చేస్తోంది.

"నేలకు పోయే దానిని నెత్తికి పాము కున్నట్టు - మా అక్క తను ఎంచుకున్న దారిలో వెళ్లిపోయినందుకు - మీరు పెళ్లి దారే వదిలేసి, ఆ మాటే అడ గొద్దనే వైరాగ్యంలో పడిపోవడ మేమిటీ ? బాగాలేదు - ఆలోచించండి." ఆరిందాలా అదోలా త లూపుతూ మరీ చెప్పింది పవిత్ర.

సుకుమారి పెదాల మీదకి చిరునవ్వు చేరుకుంది. "చాలా మంచి మాటే చెప్పావ్ కానీ - నేను ఓ మాట చెప్పనా?" అ నడిగింది అభిమానంగా.

" చెప్పండి ?"



తేనె తెలుగు

"ఏమిటి, చీమలు వస్తున్నాయి?"

"మీరు తేనె లొలికే తెలుగు మాట్లాడుతున్నందు వల్ల."

వి. మంజురాణి [హనుమకొండ]

"నీకు ఇంకా పె ళ్లవ్వలేదు కదా! అప్పుడు మీ అక్క కోసం అనుకున్న స్థానంలోకి ఇప్పుడు నువ్వు వెళ్లగలవా?"

"ఆయన ఒప్పుకుంటారా?"

తుళ్లి పడ్డాను. అస లా మాట అడిగిన సుకుమారి కూడా ఉలిక్కి పడింది.

పవిత్ర సుతా రంగా నవ్వింది. "మీ రడిగింది కొత్త విషయమేం కాదు. ఇంతకుముందే ఇద్దరు చెప్పడం నేను ఒప్పుకోవడం కూడా జరిగిపోయింది." ఆ చివరి మాట అం టున్నప్పుడా ముఖంలో చిన్న సిగ్గు ఛాయ అవహించింది.


నా వంక చురుకుగా చూసింది సుకుమారి. 'నా కేం తెలియదు మొర్రో!' అని చూపులతోనే మొరపెట్టుకున్నాను.

"అవును - ఆయన కిదేం తెలీదు.." చిన్నగా నసిగింది పవిత్ర.

సుకుమారి ఏదో అడగబోయే సమయానికి మళ్లీ

## జలగ నుండి ఔషధం

గాయమైతే రక్తం గడ్డకట్టక పోతే ఎంత ప్రమోదమో, ప్రవహించ వలసిన రక్తం గడ్డ కట్టడం కూడా అంతే ప్రమాదం. మెర్క్ కంపెనీ శాస్త్రజ్ఞులు, మెక్సికన్ జలగ లాలాజల గ్రంథుల నుండి వేరు చేసిన ఒక ప్రోటీన్ రక్తం గడ్డకట్టడాన్ని నిరోధించే లక్షణం కలిగి ఉంది. స్తన్య జంతువుల్లో రక్తం గడ్డకట్టడాన్ని నిరోధించే ఔషధాల తయారీలో ఈ మిశ్రమాన్ని వినియోగించ వచ్చని భావిస్తున్నారు.



సమ్మెట

## నికోటిన్ టూత్ పిక్స్



**సిగరెట్**లో ఉండే నికోటిన్ ప్రమాదకరమైంది. ధూమపానం మాన్పించడానికి మరో కొత్త ఉపాయం నికోటిన్ టూత్ పిక్స్. మాంసాహారం తరువాత వళ్లలో చేరే మాంసం ముక్కలను తీసి వేయడానికి ఉపయోగించే టూత్ పిక్స్ లాగే, నికోటిన్‌తో చేసిన టూత్‌పిక్స్ మార్కెట్‌లోకి వచ్చాయి. ఒక టూత్ పిక్‌లో ఉన్న 4 మి. గ్రా. నికోటిన్ ప్రభావం, వినియోగం తరువాత 30 నిమిషాల వరకు ఉంటుంది. వాడిన తరువాత వాంతిని కలిగించే ఈ టూత్ పిక్‌లు సిగరెట్లంటే ఏహ్యం కలిగేట్లు చేస్తాయని డాక్టర్లు భావిస్తున్నారు.

నమ్మెట

ఆమే అందుకొంది

"ఆ పెళ్లి చూపుల నాటికి టెన్త్ పా నయ్యాను. మా అక్క కంటే నేను కాస్త రం గుంటాను గనుకా, బా వుంటాను గనుకా నన్ను వీళ్ల ముందుకు రా వద్దని శాసించింది మా నా న్నమ్మ. దేవుడి గదిలో తలుపు వక్కగా దాక్కొని ఆయననే చూస్తూ నిలబడ్డాను. ఆ తంతు ముగిసి అందరూ వెళ్లిపోయాక "ఆయన చాలా బావున్నాడే" అన్నాను మా అక్కతో. తనూ ఒప్పుకుందా మాట. "ఎలాగూ పెళ్లి తలంపు పెట్టుకున్నారు గనుక, ఆయనకు ని న్నిచ్చి చేస్తే బాగానే ఉంటుంది. వయసులో ఏ డెనిమిదేళ్ల తేడా - పెద్ద లెక్కలోకి రాదు. "ఏమంటావ్?" అ నడిగింది నన్ను. తను వెళ్లి పోతూ రాసిన ఉత్తరంలో కూడా, మా పెళ్లి జరిపిం చెయ్యమని మా నాన్నను కోరింది. జరిగిన విషయాన్ని వీళ్లకి తెలియజేయడానికని బయలుదేరుతూ, మా నాన్న నా అభిప్రాయం అడిగారు. కాని - వీళ్ల నాన్న గారు ఆ వ్రసక్తే తే వద్దని కొట్టి పారేశారట!" అంటూ పేలవంగా నవ్వింది.

టీ సేవించి వచ్చిన డ్రైవర్ హారన్ మ్రోగిస్తున్నాడు. ముగ్గురం వడి వడిగా నడిచాం. సుకుమారి ముందుగా చొరబడింది బస్‌లోకి.

ఇంతకు ముందు పవిత్ర కూర్చున్న సీట్లో ఓ నడివయస్కురాలు కూర్చుని ఉంది. ఆమెని ఇటువైపు జరగమని, ఆ స్థానంలోకి తను వెళ్లి పోతూ "మీ రిద్దరూ అక్కడ కూర్చోండి" అని ముక్తసరిగా చెప్పేసి కిటికీ వైపు తల తిప్పేసింది.

పవిత్ర బిడియంగా చూసింది నా వంక. నా కెటు చూడాలో పాలుపోలేదు. బస్‌ను బాక్ చేస్తున్నాడు డ్రైవరు. ఇంచుమించుగా అన్ని సీట్లూ నిండుగానే కనబడుతున్నాయ్. పవిత్ర కిటికీ వక్క సీటులోకి వెళ్లింది. నాకూ తప్పలే దింక.

ఆ కుండ మార్పిడికి కారణమైన సుకుమారి మీద బోలెడు కోప మొచ్చేసింది. అది అదుపులో పెట్టుకోవడానికి సిగరెట్‌ని ఆశ్రయించాల్సొచ్చింది.

ఆ సీట్లో కూర్చొబోతూ చేతిలోకి తీసుకున్న సినిమా పత్రికను అటూ ఇటూ త్రిప్పి, ఒకటి రెండు హెడ్ లైన్స్ చూసి వళ్లో పెట్టుకుని నా వైపు తిరిగింది పవిత్ర -

"అనవసరంగా దిగులు పడకండి. ఆవి డలా అడిగారు గనుక నే నా మాట అనాల్సొచ్చింది - జరిగింది చెప్పాల్సి వచ్చింది. కాని - మీరు మీ కిష్టమైన అమ్మాయిని చూసుకుని - పెళ్లి చేసుకు తీరాలి! ఎందుకంటే - మీరు పెళ్లి చేసుకోకపోవడం వల్ల, ఇద్ద రాడవాళ్లు అనవసరంగా మీ ఉసురు పోసుకుంటున్నారేమోనని చాలా సందేహం ఉంది నాకు!" నిదానంగా నిర్మలంగా చెప్పింది.

విస్మయంగా చూశా నామె వైపు. చాలా దృఢంగా చూపు నిలబెట్టింది. నేనే జారిపోయాను ఆ కళ్లల్లో కళ్లు పెట్టి చూడలేక.

"ఆవిడ మాటల్ని బట్టి మిమ్మల్ని కా దని ఇం కెవరినో చేసుకున్న ఆమె సంసార జీవితం ఒడిదుడుకుల్లో ఉందని అర్థమైంది నాకు. లాంఛనంగా మీతో పెళ్లి చూపులు జరిపించుకుని, వాంఛించిన వాడితో వెళ్లిపోయిన మా అక్కకి, పెళ్లై ఆరేళ్లయినా కడుపు పండలేదు. దానికి పిల్ల లంటే ప్రాణం. శారీరకంగా ఆ ఇద్దరిలోనూ ఎలాంటి లోపమూ లేదని డాక్టర్లు పరీక్షలు చేసి మరీ చెప్పారుట. చాదస్తం అనుకున్నా అర్థంలేని వెర్రి అనుకున్నా - మీ పెళ్లి వల్ల వాళ్ల వాళ్ల వాంఛితాలు నెరవేరతాయేమో అనిపిస్తోంది నాకు..?" ఆసక్తిగా చూసింది.

ఆ వాదానికి నాలో నేనే - నవ్వుకోకుండా ఉండలేకపోయాను.

కాని - సెంటిమెంట్‌ని ధిక్కరించి ఆలోచించే సాహసం లేదు నాకు.

'నేను పెళ్లి చేసుకుంటే - సుకుమారి సంసార జీవితం బాగుపడుతుందా?'

ఇంక రెండో ఆలోచన రా లేదు నాకు.

యలమంచిలి దాటిన విషయం తెలియనే తెలియదు. అనకాపల్లి చేరుకుంది బస్సు. దిగిన వాళ్లు లేరు గాని పది మంది ఎ క్కేశారు.

స్టాండింగ్ పాసెంజర్స్ ఎక్కువవడం వల్ల నేను కాస్త పక్కకి జరగా ల్సొచ్చింది. నా భుజానికి సున్నితంగా రాసుకుంది పవిత్ర భుజం.

"మరి - నేను ఎక్కువ చదువుకోలేదు" నన్నగా గొణిగాను.

సమ్మోహనంగా చూసింది తను. "ఫర్వాలేదు. నా డిగ్రీ అక్కడి సంచీలో ఉంది. ఇప్పుడే తీసి చిం చేస్తాను" అని లేవబోయింది.

చేయి పట్టుకున్నాను. కావాలని కాదు - అది యాదృచ్ఛికం.

"మరి రేపు ఇంటర్వ్యూ కదా?"

"ఇంకేం ఇంటర్వ్యూ? అయిపోయిందిగా! నేన్ను సెలక్టయిపోయాను కూడాను!" అని వెన్నెలంటి నవ్వు రువ్వి - "లేదా?" చిలిపిగా చూసింది.

తన అరచేతిలోకి నా అరచేతిని పో నిచ్చి వేళ్ల మధ్యకి వేళ్లు దూర్చేను.

కాంప్లెక్సుకు చేరుకుంది బస్సు. వైజా గొచ్చేశాం.

మాకు మాట మాత్రమైనా చెప్పకుండా గాజువాకలో దిగిపోయి నట్టుంది సుకుమారి! లగేజి బెర్తు మీద నుంచి తను సంచి తీసుకోవడం కూడా మేం గమనించ లేదన్నమాట! ఆ చోట్లో పవిత్ర సంచి కనిపించింది. నా బ్రీఫ్‌కేస్‌తో పాటు దానినీ అందుకున్నాను.

